
# మహిళలు చేసిన మనిషి




బి. స్వర్ణాంబ

"అమ్మా, అమ్మా, కోతి మన పెరట్లో ఉగ్గు గిన్నె పడేసిందమ్మా, ఇదిగో" అంటూ తెచ్చాడు రాజా.

సుందరమ్మ అది తీసుకుని చూచింది.

అది వెండి ఉగ్గు గిన్నె. 'ఎక్కడ చూశాను?' అంటూ జ్ఞాపకం చేసుకుంది.

కాస్సేపటికి గుర్తొచ్చింది. అది మూడో ఇంటి రంగనాయకమ్మగారిది. వాళ్ళ పాపకు ఉపయోగిస్తూండగా తాను చూచింది ఎన్నోమార్లు.



స్టీలు పాత్రలను బూడిదతో తోమితే వాటి మెరుగు పోతుంది. వాటిని చింతపండుతో తోమి రెండు మూడు నిమిషాలు వాననిచ్చి నీళ్ళతో కడిగేస్తే మెరుగు పోకుండా తళతళలాడుతూ ఉంటాయి.

"వాళ్ళ కిచ్చేద్దామా, వద్దా?" అంటూ చాలా సార్లు త్రిప్పి త్రిప్పి చూచింది గిన్నెను.

సుమారు ముప్పయిరూపాయలైనా ఉంటుందేమో? అయినా వాళ్ళకెలా తెలుస్తుంది ఇది తమ యింట్లో వుందని? కోతులు, కాకులు, ఎన్నో వస్తువులు తీసికెళ్ళి పారేస్తూంటాయి. ఎక్కడ పారేసిందో ఏమో అని కాస్సేపు వెదికి ఊరుకుంటారు.

ఇలా నిర్ణయించుకుని పెట్లో అడుగున పడేసింది ఉగ్గు గిన్నెను.

పైగా కొడుకును హెచ్చరించింది. "ఒరేయ్, నీవు వాళ్ళెవళ్ళతో చెప్పకు గిన్నె మనకు దొరికిందని...." అని.

ఆ రోజు రాత్రి రాజా తన తండ్రితో చెప్పాడు ఉగ్గు గిన్నె సంగతి.

"ఎవరిదో పాపం, ఇవ్వలేకపోయూరా?" అన్నాడు సుబ్బారావు.

"ఆఁ....మీది మరీ చాదస్తం. ఇకదాన్ని పట్టుకుని ఇల్లిల్లూ ఎక్కడ తిరగను కోతిలాగా? అదేం బరువా? ఒక మూల పడి వుంటుంది పెట్లో—" అన్నది సుందరమ్మ.

సుప్రీం కోర్టు జడ్జీగారి తీర్పులాంటిది సుందరమ్మ మాట సుబ్బారావుకు. మహానుభావుడు ఇంకేం పలకలేదు. అసలు సుందరమ్మ మెళ్ళో మూడు ముళ్ళు వేసిన నాడే సుబ్బారావు నోరు కట్టుబడిపోయిందని సుందరమ్మ సంగతి తెలిసినవారు చెప్పుకుంటూంటారు.

ఒకడే బిడ్డ కావడం చేత రాజా అంటే ఇద్దరికి అమితమైన ముద్దు. ఎంత అల్లరి చేసినా వాణ్ణి మందలించరు. ఏ తప్పు పని చేసినా కోప్పడరు.


"ఒరేయ్ రాజా, నరసింహం దుకాణంలో రెండు అగ్గిపెట్టెలు తీసుకురారా. ప్రొద్దున్న మీ నాన్నగారితో చెప్పటం మరిచేపోయాను—" బతిమాలుతుంది సుందరమ్మ.

"నేను ఆడుకోవాలి, ఇప్పుడు వెళ్ళను పో—" సుపుత్రుడు మొరాయిస్తాడు.

"నేను డబ్బులిస్తాగాని వెళ్ళరా నాయనా–" అని వాడికి డబ్బుపై ఆశ చూపించి పంపిస్తుంది తల్లి.

"ఏమండీ మీవాడు మా వాణ్ణి బూతులు తిడుతున్నాడు చూశారా, కాస్త మందలించండి." అంటూ పక్కింటి సీతమ్మ సుందరమ్మతో చెబుతుంది.

"మా రాజా అలాంటివాడు కాదు; అనవసరంగా పసిబిడ్డను ఆడిపోసుకోకండి!"



రాగి బాయిలర్లను, బాగా చిలుమువట్టిన ఇత్తడి వస్తువులను, చింతపండు, పొడి ఉప్పు కలిపి తోమితే వాటికి పట్టిన మురికి వదిలి, మెరుస్తాయి.

ఈ చిట్కాలు పంపినవారు :
వి. కనకదుర్గ

అంటూ వెనకేసుకొస్తుంది సుందరమ్మ.

చిన్నప్పటి నుండి కొడుకును అలాగే పెంచింది తల్లి. రాజా ఇప్పుడు సెకెండ్ ఫారమ్‌లోకి వచ్చాడు. అవాళ — "చదువుకోరాదురా కాసేపు—?" అన్నాడు సుబ్బారావు ఆడుకొంటున్న కొడుకునుద్దేశించి. "పొద్దున్నుండే చదువుతూనే వున్నాడండీ కుర్రనాగన్న. వేలెడంత వెధవలకు ఇన్నిన్ని పుస్తకాలు; పైగా వాటిల్లో పరీక్షలు. ఏం గవర్నమెంటో ఏమో! కాస్తయినా బుర్రలేదు. ఇంత చిన్న పిల్లలు ఎలా చదువుతారంట? పుస్తకం ముందేసుకోగానే నిద్ర ముంచుకొస్తుందాయె...." కొడుకు మీద ప్రేమతో ప్రభుత్వాన్ని తిట్టిపోసింది సుందరమ్మ.

తల్లి సపోర్టు చూచుకుని రాజా మెల్లిగా టేబిల్‌పై తలపెట్టి నిద్రపోయాడు. వాడికసలు చదవాలంటే విసుగు. చదివినా బుర్ర కెక్కిచావదు.

రాజా మరుసటి దినం ప్రొద్దున్నే లేచి అమ్మ దగ్గర ఏడవసాగాడు. "ఏమయిందిరా, వెర్రి తండ్రీ?" అని ప్రేమగా వాకబు చేసింది సుందరమ్మ.

"నాకు భయంగా వుందమ్మా, పరీక్షలో ఫెయిలయితే నాన్న తిడ్తారు" అన్నాడు వాడు షర్టుతో ముక్కు తుడుచుకుంటూ.

ఇంతలో రాజా క్లాస్‌మేట్ సుధాకర్ వచ్చాడు. అతను చాలా తెలివైనవాడు. క్లాసులో ఎప్పుడూ ఫస్టు మార్కులే.

సుందరమ్మ ఆ సంగతి విన్నది. కాబట్టి వెంటనే ఆమె బుర్రలో ఉపాయం మెరిసింది.

"ఒరేయ్, సుధా, మా రాజా భయపడుతున్నాడు పరీక్షలంటే. నీవు కాస్త వాడికి తెలియనివి చూపించరా! రాజా నీ స్నేహితుడే కదా? వాడు పరీక్ష తప్పిపోతే ఏం బాగుంటుంది చెప్పు?" అంటూ బతిమాలి, అతని చేతిలో జంతికలు పెట్టింది.


ఆ పరీక్షల్లో సుధాకర్ పుణ్యమా అని గట్టెక్కాడు రాజా అత్తెసరు మార్కులతో.

అంతేకాదు పబ్లిక్ పరీక్షలన్నీ అలాగే, మాస్టర్లను ఏమార్చి కాపీకొట్టి పాసయ్యాడు రాజా.

సుబ్బారావుకు ఈ విషయం తెలిసి మందలించాడోసారి "కాపీకొడతావురా వెధవా?" అంటూ.

"మీరూరుకోండి. అన్నన్ని పుస్తకాలు ఎలా చదువుతాడు? వాడికసలే తలనొప్పి, కండ్లుమంట" అంటూ సుందరమ్మా వెనకేసుకొచ్చేది కొడుకును.

"ఏం, ఊళ్ళో నీ కొడుకొక్కడే చదువు



వేసవిలో పాలు విరిగిపోవడం తరచుగా జరుగుతూ వుంటుంది. అలా పాలు విరగకుండా ఉండాలంటే ఒక వళ్ళెంలో చల్లని నీరు పోసి, పాలగిన్నెను అందులో ఉంచాలి.

తున్నాడా ఇన్నిన్ని పుస్తకాలు? ఆ సుధాకర్ చూడరాదూ ఎప్పుడూ ఎనభైకి తక్కువ రావు మార్కులు....''

సుబ్బారావు, రాజాను తిట్టడమే కాదు, సుధాకర్‌ను పొగడటం సుందరమ్మ సహించలేక పోయేది. ''మీ బిడ్డ మీకు శత్రువులాగున్నాడే? ఊళ్ళో వాళ్ళను పొగడుతారేమిటి? ఆ సుధాకర్ వాళ్ళనాన్న ఇంజనీరు. ఆ తెలివి తేటలే పిల్లలకూ వచ్చుంటాయి. మన గుమాస్తా తెలివి మన బిడ్డకు వచ్చింది!''

మొగుడి నోరు మూయించటం సుందరమ్మకు ఐస్ క్రీమ్ తిన్నంత సులభం, ఇష్టం. పాపం మానవుడు నోరు మూసుకు వెళ్ళేవాడు.

తండ్రి దండించబోతే తాను వెనకేసుకు రావడమే కాక పనికిమాలిన పనులను తానే ప్రోత్సహించి రాజా భవిష్యత్తును గతుకులబాట చేసింది సుందరమ్మ.




ఉల్లిపాయలు తరిగినప్పుడు చేతులకు ఆ వాసన వడుతుంది. ఉల్లిపాయలు తరిగాక చేతులకు ఉప్పు పట్టించి కడిగితే ఆ వాసన పోతుంది.

*

రాజా ఇప్పుడు బాధ్యతగల ఆఫీసర్. తల్లి చిన్నప్పుడు నేర్పిన విద్యలన్నీ సమగ్ర స్వరూపాన్ని ధరించాయి ఇప్పుడు.

పేపర్ టేబుల్‌పైనుండి కదలాలంటే లంచం. గవర్నమెంట్ దృష్టిలోకి వెళ్ళాలంటే లంచం. సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వ్యక్తి దాన్నంత తేలిగ్గా మరిచిపోలేడు. అదికూడా ఒక వ్యసనం. త్రాగుడు, చీట్ల పేకాట లంత సులభంగా దానికి దాసుడై పోతాడు మనిషి.




కొత్త చీరెలు తడిపేటప్పుడు – అందులోనూ ముఖ్యంగా రంగు చీరెలు తడిపేటప్పుడు— నీళ్ళలో కొత్త ఉప్పువేసి తడిపితే రంగు వెలిసిపోదు. అలాగే రంగు చీరెలను నీడలోనే ఆరెయ్యాలి.

ఇప్పుడు రాజాను ఈ విషయంలో ప్రోత్సహించడానికి సుందరమ్మ లేకపోయినా, రాజా భార్య కమల ఉంది.

''ఏమండీ, పక్కింటి తాసీల్దారుగారు భార్య రవల కమ్మలు చేయించుకుందండీ. పేరంటానికి వెడితే అందరూ నావైపు అదోలా చూశారు. మీకూ అంతే జీతంకదా? ఏమిటో నాకు నామోషీగా అనిపించింది....''

భార్య, పాపం రవల కమ్మలు లేక ఎంత బాధపడిపోతోందో అర్థం చేసుకున్నాడు రాజా. పైగా నలుగురిలో తలవంపులు కూడాను. తనేం అప్రయోజకుడా?

వెంటనే నాలుగైదు బిల్లులు పంపటంలో ఆలస్యం చేయసాగాడు. ఆ బిల్లులు తాలూకు వ్యక్తులు విషయం గ్రహించి చేయి తడిచేసారు. ఫలితం రవల కమ్మలు. ఇలా ఎన్నో విధాలుగా డబ్బు సంపాదించేవాడు రాజా. ఇప్పుడతనికి సొంత ఇల్లుంది. ఇంటినిండా మంచి ఫర్నిచర్; భార్య వంటి నిండా నగలు; ఆమె బీరువానిండా పట్టు చీరలు.

కొంతమంది సంతోషంగా ఇస్తే, కొందరు తిట్టుకుంటూ ఇచ్చేవారు, లంచం! ''వీడికి ఎప్పుడు వినాశకాలం దాపరిస్తుందో'' అనుకునే వారు ఇవ్వలేని వాళ్ళు.

కొన్నాళ్ళకు వాళ్ళ శాపాలు ఫలించి నిజంగానే వినాశకాలం దాపురించింది రాజాకు.

అవినీతి నిరోధక శాఖవారు, అతను లంచం తీసుకుంటూండగా పట్టుకుని అరెస్టు చేయించారు.

పాపం రాజా–తన ఆదాయం దాచి, ఇనకమ్ టాక్స్ ఎగ్గొట్టటం, ఇష్టం వచ్చినట్టుగా లంచాలు తీసుకోటం అన్నీ బయటపడ్డాయి.

అతని ఉద్యోగం ఊడింది. కృష్ణజన్మస్థానం ప్రాప్తించింది.

కటకటాల వెనుక కూర్చున్న రాజా ఆత్మ విమర్శ చేసుకోసాగాడు.

తనలో ఇలాంటి పాడుబుద్ధుల్ని ప్రవేశ పెట్టింది తన తల్లి.

దొంగతనం పాపమని చెప్పలేదు.

ఏదైనాపని చేయాలంటే లంచం ఇచ్చి పంపేది.

పరీక్షల్లో కాపీకొట్టరాదని మందలించలేదు. పైగా తండ్రిని తిట్టేది తనను మందలిస్తే; తర్వాత భార్య....



వంట పూర్తికాగానే చాలామంది నిప్పుల మీద నీళ్ళు చల్లి ఆర్పుతూ ఉంటారు. ఒకవేళ వెంటనే బొగ్గులు అవసరమనుకోండి. అప్పుడు తడిసిన బొగ్గులు అంటుకోవడం కష్టమవుతుంది. కనుక కణకణలాడుతున్న నిప్పులను అలాగే ఏ పాత డబ్బాలోనైనా వేసి గాలి చొరకుండా మూత పెట్టేస్తే చాలు; అవి ఆరిపోతాయి.

ఈ చిట్కాలు పంపినవారు : అంగర శ్రీదేవి

అదిలేదు, ఇదిలేదు, ఇదికావాలి, అంటూ తనలో అవినీతి ఎక్కువకావడానికి దోహదం చేసింది. తనకు అంతరాత్మ అంటూలేదు. మంచీ, చెడూ బేరీజు వేసుకునే శక్తిలేదు. వాళ్ళు ఆడించినట్లల్లా ఆడాడు.

రాజాకు వాల్మీకి కథ గుర్తొచ్చింది. ఇప్పుడు తన పాపాన్ని ఎవరు పంచుకుంటారు? పంచుకున్నా మచ్చ పోయేదా?

రాజాలో పశ్చాత్తాపం అధికం కాసాగింది. అతను అంతరాత్మ గోల భరించలేకపోయాడు.

అతని తప్పు అతణ్ణి కాల్చివేయసాగింది.

మరుదినం భర్తను చూడటానికి వచ్చిన కమలకు, రాజా కళేబరం చూపించారు జైలు అధికారులు.

అతను ఆత్మహత్య చేసుకున్నాడు.